తొలివెలుగు
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం.. జాతీయ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
యాదాద్రిభువనగిరి | సోమవారం 21 సెప్టెంబర్ 2026

కామన్ టికెట్ రెడీ

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఎంఎంటీఎస్ రైలు, మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సు సేవలను పరస్పరం అనుసంధానిస్తూ సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమన్వయ ప్రణాళికను రూపొందించింది. ఎంఎంటీఎస్, మెట్రోరైలు, బస్సులకు సంబంధించి కామన్ టికెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు మొదటి–చివరి మైలు కనెక్టివిటీని మెరుగుపరచడం, రహదారి రద్దీని తగ్గించడం, ప్రజా రవాణా వినియోగాన్ని పెంపొందించడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. అయితే ఎంఎంటీఎస్, మెట్రోరైలు, బస్సులకు సంబంధించిన కామన్ టికెట్ రెడీ చేశారు. దీనికి సంబంధించిన సాఫ్ట్‌వేర్, మొదటి, చివరి కనెక్టివిటిలో భాగంగా ప్రయివేటు రవాణా మార్గాలైన ఓలా, ఉబర్, ర్యాపిడోలతో అనుసంధానం చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ముందుగా కామన్ టికెట్‌లో మెట్రోరైలు, ఆర్టీసీ, ఎంఎంటీస్ వాటాలను నిర్ణయించారు.

ప్రభుత్వ ఉద్యోగులు వద్దు..

'ఔట్‌సోర్సింగే' ముద్దు?

చౌటుప్పల్ మున్సిపాలిటీలో 'ఔట్‌సోర్సింగ్' రాజ్యం?

కీలక విభాగాల్లోనూ వారి జోక్యంపై ఆరోపణలు

కౌన్సిల్ బడ్జెట్ బిల్లుల వ్యవహారంపైనా అనుమానాలు

కిందిస్థాయి సిబ్బందిపై వేధింపుల ఆరోపణలు.. కలెక్టర్ విచారణకు డిమాండ్

తొలివెలుగు, చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఔట్‌సోర్సింగ్ సిబ్బంది హవానే ఎక్కువగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాలనాపరమైన కీలక వ్యవహారాల్లో కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ పరిధికి మించి జోక్యం చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మున్సిపల్ కార్యాలయ వ్యవహారాలపై స్థానికంగా చర్చ జరుగుతోంది.

కీలక విభాగాల్లోనూ జోక్యం?

మున్సిపాలిటీలో అత్యంత కీలకమైన ఇంజనీరింగ్, ఆర్థిక వ్యవహారాల్లోనూ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జోక్యం ఎక్కువగా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. వివిధ బిల్లుల వ్యవహారాల్లోనూ వారు కీలకంగా వ్యవహరిస్తున్నారని, కొన్ని బిల్లులను త్వరితగతిన పరిష్కరించే స్థాయిలో వారి ప్రభావం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ అంశాలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

బడ్జెట్ బిల్లుల వ్యవహారంపైనా చర్చ:

ఇటీవల నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన బడ్జెట్ బిల్లుల తయారీ, ఆర్థిక నివేదికల రూపకల్పన వంటి వ్యవహారాల్లోనూ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జోక్యం ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల పర్యవేక్షణలో జరగాల్సిన పనులు వారి ఆధ్వర్యంలోనే సాగుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

కిందిస్థాయి సిబ్బందిపై వేధింపుల ఆరోపణలు:

కార్యాలయంలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగులు, ఇతర సిబ్బందిపై కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఒత్తిడి, వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.

కలెక్టర్ విచారణకు డిమాండ్:మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి అప్పగించిన విధులు, వారికి ఉన్న అధికార పరిధి, ఇంజనీరింగ్, బిల్లులు, ఆర్థిక వ్యవహారాల్లో వారి పాత్రపై జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని, కీలక బాధ్యతలను నియమావళి ప్రకారం అర్హులైన ప్రభుత్వ సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సట్టు తిరుమలేశ్‌ను అభినందించిన హరీశ్‌రావు

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంస

తొలివెలుగు, రాజాపేట : రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేశ్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు. మోత్కొండూరులో జరిగిన ప్రత్యేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ద్వారా తిరుమలేశ్ పార్టీ కార్యక్రమాలు, కార్యకలాపాల గురించి హరీశ్‌రావు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వేదికపై సట్టు తిరుమలేశ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలకు అండగా ఉంటూ, ప్రభుత్వ విధానాలు, పథకాల అమలులోని లోపాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్తూ తిరుమలేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని హరీశ్‌రావు ప్రశంసించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు సూచించినట్లు పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మోటార్‌కు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో

ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లిన రైతు

ఏబీ స్విచ్ ఆన్ చేస్తుండగా ప్రమాదం



తొలివెలుగు, వలిగొండ : విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వేములకొండ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఏనుగుల ఐలయ్య (41), తండ్రి సత్తయ్య, వ్యవసాయ బావి వద్ద మోటార్‌కు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాడు. అక్కడ ఏబీ స్విచ్‌ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఐలయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై మృతుడి కుమారుడు ఏనుగుల శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

TGTEL/26/A6221
తొలివెలుగు
సోమవారం 21 సెప్టెంబర్ 2026

లక్ష పుష్పార్చన, సామూహిక కుంకుమార్చనలు

రఘునాథపురంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

అధిక సంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్య కుటుంబాలు

తొలివెలుగు, రాజాపేట: రాజాపేట మండలం రఘునా థపురంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆదివారం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథునికి తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్యులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పుష్పార్చనలు, కుంకుమార్చనలు నిర్వహిం చారు. రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల సిద్ధిలింగం ఆధ్వర్యంలో కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరిగింది. విగ్రహదాతలు చట్లపల్లి శ్రీధర్–మంజుల దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహా అన్నప్రసాద వితరణ

హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్

తొలివెలుగు, చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని హ్యాండ్లూమ్ మార్కెట్ కాలనీలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ

వినాయక మండపం వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మోగుదాల పావని రమేష్‌గౌడ్, కౌన్సిలర్ పిల్లలమరి మధుసూదన్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు రాజేష్, రామకృష్ణ, నవీన్, భాస్కర్, రమాశంకర్, ఎస్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసిన మాందాపురం పాలకవర్గం

గ్రామ సమస్యల పరిష్కారానికి వినతి

ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, మట్టి రోడ్ల సమస్యలపై వినతిపత్రం

తొలివెలుగు, వలిగొండ : మాందాపురం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. గ్రామ సర్పంచ్ దంతూరి యాదమ్మ–ఆంజనేయులుగౌడ్ సమక్షంలో ఎమ్మెల్యేను కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల కొరతతో పాటు మట్టి రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోలిపురం ఉపేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కూసంగి రాములు, మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కూసంగి రాములు, బోయపల్లి మల్లారెడ్డి, యాదిరెడ్డి, కూసంగి స్వామి, వార్డు సభ్యుడు బద్దం ప్రభాకర్‌రెడ్డి, కలకోటి అంజయ్య, పలుసం పద్మ, పల్లపు ప్రేమలత, ఈదయ్య, కూసంగి రాధిక, పలుసం శివ, కూసంగి విజయ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా అన్నదానం

గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ఐ కుశకుమార్

భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన ఎస్ఐ

శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

తొలివెలుగు, చిన్నగూడూరు: చిన్నగూడూరు మండల కేంద్రంలోని బోయిని బజారులో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్నగూడూరు ఎస్ఐ కుశకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం భక్తులతో కలిసి వరుసలో కూర్చుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎస్ఐ భక్తులతో కలిసి సాధారణంగా అన్నప్రసాదం స్వీకరించడం కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది.

కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ కుశకుమార్‌కు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి అభినందించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం మహా అన్నదానం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, వృద్ధులు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేసి వరుసల్లో అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బోయిని పెద్ద యాకన్న, మంచాల గౌరీశంకర్, బొల్లం రాము, బోయిని చిన్న యాకన్న, మాచర్ల దేవేందర్, మాచర్ల ఉదయ్, పసునది శీను, పేర్ల రాంబాబు, రత్నపురపు వీరస్వామి, కొమ్ము మల్లయ్య, షేక్ రహీం పాషా, దాసరి నరేందర్, దాసరి శ్రీను, అధికారులు, గ్రామస్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

వైన్స్ సమీపంలోని చెట్ల పొదల్లో మృతదేహం లభ్యం

మృతుడు అన్నవరపు నాగరాజు (35)గా ప్రాథమిక గుర్తింపు

మృతికి గల కారణాలపై చౌటుప్పల్ పోలీసుల దర్యాప్తు

తొలివెలుగు, చౌటుప్పల్ : మల్కాపురం గ్రామంలోని వైన్స్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. మల్కాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మధ్యాహ్నం 12 గంటల సమయంలో వైన్స్ సమీపంలోని చెట్ల పొదల్లో మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న పెట్రోల్ మొబైల్–2 సిబ్బంది సైదయ్య, హెచ్‌సీ–1226, హెచ్‌జీ–720 సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ ఓ పురుషుడి మృతదేహం ఉన్నట్లు గుర్తించారు. ప్రాథమిక విచారణలో మృతుడిని అన్నవరపు నాగరాజు (35)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు గుంటూరు జిల్లా తోట్లవల్లూరు మండలం కొమ్మనూరు వాసిగా, వెల్డర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు మృతికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన ఇతర వివరాలపై దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం తదితర ప్రక్రియల అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

జై శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో గోవింద నామస్మరణ

శ్రీ వెంకటేశ్వర స్వామిని కొలుస్తూ సహస్ర పారాయణం

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు

రాజాపేట మండలంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో గోవింద నామస్మరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేషమైన రోజును పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని కొలుస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని సకల దేవతామూర్తుల సన్నిధిలో భక్తులు సహస్ర పారాయణం చేశారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. కార్యక్రమంలో బెజుగం రాజేశ్వరి, బిర్రు లక్ష్మి , భోగ లత, పుష్పలత, పరమేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

–రాజాపేట, తొలివెలుగు

పేకాట రాయుళ్ల గుట్టురట్టు

ఆరుగురు అరెస్ట్, రూ.26 వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం

ఆరు ద్విచక్ర వాహనాలు, 106 పేకముక్కలు సీజ్

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చౌటుప్పల్ పోలీసులు

తొలివెలుగు, చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణంలోని మల్లికార్జున నగర్‌లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మధకుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఇన్‌స్పెక్టర్ ఆదేశాలతో ఎస్ఐ బి. అజయ్ భార్గవ్ సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో మల్లికార్జున నగర్‌లోని ఓ ఇంటిపై దాడి చేశారు. ఈ సందర్భంగా అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. విచారణలో ఆ ఇల్లు చౌటుప్పల్ పట్టణానికి చెందిన రెడ్డగోని మల్లేష్‌కు చెందినదిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని రావుల లింగయ్య (అంతమ్మగూడెం), నల్లెంకి లింగస్వామి (పీపల్‌పహాడ్), దిండి రాఘవ రెడ్డి (ఆరెగూడెం), తీగల రమేష్ (చౌటుప్పల్), బొంగు రమేష్ (చౌటుప్పల్)గా గుర్తించినట్లు పేర్కొన్నారు.

వారి నుంచి రూ.26 వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలు, 106 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ జి. మన్మధకుమార్ వెల్లడించారు.

సర్వేల్ గురుకులాన్ని సందర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

బక్కి వెంకయ్యకు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్‌వీ నాయకులు

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి: బక్కి వెంకయ్య

తొలివెలుగు, సంస్థాన్ నారాయణపురం: సర్వేల్ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, మెన్వత్ రాంబాబు నాయక్, కోంకటి లక్ష్మీ నారాయణలకు బీఆర్ఎస్‌వీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేష్, సర్వేల్ మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బీఆర్ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి కట్టెల మల్లేష్ తదితరులు కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం బక్కి వెంకయ్య మాట్లాడుతూ.. సర్వేల్ గురుకుల పాఠశాలలో గతంలో చదువుకున్న పలువురు విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

రాజాపేట మండలంలో 18 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

నేడు అభినందన సత్కార కార్యక్రమం

ప్రశంసా పత్రాలు అందజేయనున్న ఎంఈఓ మనోజ్‌కుమార్

తొలివెలుగు, రాజాపేట: రాజాపేట మండలంలోని 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి కోచన మనోజ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఎంఆర్సీ కార్యాలయంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులకు సోమవారం (21వ తేదీ) ప్రత్యేక అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్లు చెప్పారు.

ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు

నమిల ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు నమిల భరత్‌కుమార్‌గౌడ్
రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు కిరణ్
బేగంపేట ఉన్నత పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయుడు ప్రదీప్‌కన్నా
రఘునాథపురం ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సమ్మిరెడ్డి
పాముకుంట ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్
రాజాపేట ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు పత్రిసా
సింగారం ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి
పారుపల్లి ఉన్నత పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయురాలు కృపాప్రచారిణి
బేగంపేట ఉన్నత పాఠశాల పీఈటీ సంపత్
నమిల ఉన్నత పాఠశాల సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు మహిపాల్‌రెడ్డి
పాముకుంట ఉన్నత పాఠశాల పీఈటీ ప్రభ
బొందుగుల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు జరీనా
కురారం ఉన్నత పాఠశాల స్పెషల్ ఎడ్యుకేటర్ శివరాజ్
రఘునాథపురం పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు వెంకటేష్
కురారం ఉన్నత పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలు సుజాత
కొండ్రెడ్డిచెరువు ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు మహేందర్
పారుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రావణి
రాజాపేట హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు రామలింగచారి

మండలంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు బోధనలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను గుర్తించి ఈ ఎంపిక చేపట్టినట్లు ఎంఈఓ మనోజ్‌కుమార్ తెలిపారు.

వినాయకుడికి విశేష పూజలు

ఏడో రోజు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

మంగళహారతులతో స్వామివారిని కొలిచిన మహిళలు

రాత్రి భజన.. భక్తులకు తీర్థప్రసాద వితరణ

తొలివెలుగు, రాజాపేట: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏడో రోజు శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వినాయకుడికి విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాశెట్టి శ్రీనివాసులు–శోభారాణి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులతో స్వామివారిని కొలిచి భక్తి శ్రద్ధలు చాటుకున్నారు. అనంతరం రాత్రి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.